# పెళ్లి చూపులు ::

రచన :
ఆదిపట్ల పద్మావతి.

(గత సంచిక తరువాయి)

అద్దం ముందు నిలబడి తన ప్రతిబింబాన్ని చూచుకుంటూ వెనుక నిలబడ్డ సుచరితతో "నీవు చాలా అదృష్టవంతురాలివే సుచీ మీ బావగారు రడీగా వున్నారు. జూలో జంతువులను చూసేందుకి వచ్చినట్లు నన్ను చూడ్డానికి రావడం ఏవో యక్ష ప్రశ్నలు వేయడం తీరా అమ్మాయి నచ్చింది బాధలేదని మేము అనుకోవడం. ఎక్కడో వుంటారులే చెడపడానికి చేటపెయ్యలు మనబంధువులు అదే వాళ్ళ పేరే రాబందులు. వాళ్ళు ఏం చెపుతారో ఏమిటోగాని అంత ఇష్టపడ్డ ఆ మొగ పెళ్ళివారు మళ్ళా మన మొఖం చూడరు. పోనీ కట్నాలు కనుకనా వాళ్లు అడిగినదాని ఒకటో రెండో మనం వేయడమో లేక వాళ్లు తగ్గడమో జరగడాని అంతదాకా రానీయరే ఏమిటో ఈ సంఘం నాకు పరమ అసహ్యం.

"నీకూ నాకూ అసహ్యం అయితేమట్టుకి ఏమిటి లాభం ఇంకా మన పెద్దవాళ్లున్నారు. వాళ్ళకి ఈ సంఘంలో గౌరవం, పరువు ప్రతిష్ట అని ప్రాకులాడుతున్నారు. వాళ్ళకోసం మనం ఒకరిచేత వేలు మూడిపించుకోకుండా బ్రతకాలని వాళ్ళకుంటుంది. అందుచేత తమ సంతానంకోసం అంత తాపత్రయ పడతారు." అంది సుచరిత కవిత తలలో పూలుముడుస్తూ.

"అవునే నువ్వు చెప్పిందాట్లో అబద్ధం లేదు అయినా అమ్మని అనుకోటం దేనికి చుట్టు ప్రక్కల వాళ్ళంతా అమ్మకి పురెక్కించెస్తూ ఉంటే నాన్నని తొందర చేస్తూ వుంటుంది. లోకులు విసిరే ఈ సూటులు కాణాలు తాకిడికి భయపడి తట్టుకొనే శక్తి ఏ ఒక్కరికీ లేదు. లోకం ఏమనుకుంటుందో అని అమ్మ భయం. వయస్సు మించిపోతే పెళ్ళి జరగటం కష్టం అంటుంది, అదీ నిజమే. ఈ దేశంలో ఆడపిల్ల పెళ్ళి చేసినవాడు, యజ్ఞం చేసిన వాడు ఒకటి. యజ్ఞం చేయడం ఎంత కష్టమో పెళ్ళి చేయడం అంత కష్టం. పిల్ల అప్సరస అవాలి, సకల విద్యాపారంగతురాలవాలి తలేనా తాకట్టుపెట్టి ఒకడికి అప్పగించాలి. వాడి తల్లిదండ్రులకి తాత ముత్తాతలకి జీవితాంతం దాస్యం చెయ్యాలి. ఆడదానికి ఈ దేశంలో ఇంతకన్నా లభిస్తున్న విలువేమిటి? ఈ దాస్యం చేయించుకోలేదనే ఈ అధికారం చెలాయించలేదనే ఈ సంఘంకి పెళ్ళికాని పిల్లలంటే ఈర్ష. వాళ్ళు కూడా ఈ "ఊబిలోకి కూరుకుపోలేదే" అని కళ్లు, మనలో మనకి కట్టులేదని ఈ ఆడవాళ్ళందరూ. కట్టుకట్టి కట్నాలు పుచ్చుకునే వాళ్ళని మేము పెళ్ళి జేసుకోం అని అంతా స్ట్రయిక్ చేస్తే అప్పుడు ఈ పెళ్ళి ఒక్క ఆడపిల్లలకే కావాలో మొగపిల్లలకే కావాలో తేలిపోతుంది, కానీ మనలో ఆ కట్టు మనలో లేదు అందుకే వాళ్ళ ఆటలు సాగుతున్నాయి. కవిత ఉపన్యాసం విన్న సత్యవతమ్మగారు "చాలులే గాని ఉపన్యాసం త్వరగా కానీ మూడు గంటలు దాటుతోంది," అని సుచరితవైపు తిరిగి, చూడమ్మా నువ్వు మా కాంత, వాళ్ళ ఎదుట పడకండి ఎందుకు వద్దని అన్నానో తెలుసా ఈ కాలం అమ్మాయిలు ఇంట్లో ఎంత మంది అక్క చెల్లెలు వున్నారో వాళ్ళల్లో గాని లేక వాళ్ళ బంధువుల అమ్మాయిలెవరేనా గాని ఉన్నా వాళ్ళని చూపించిన పిల్లను తప్పించి,

అందులో ఎవరినో ఒకరిని చూపించి ఈ పిల్లనైతే చేసుకుంటాం అని అంటున్నారు. అందుచేత మీ ఇద్దరూ డాబా పైకిగాని మరెక్కడకేనాగాని వెళ్ళండి అంది పెళ్ళి సంబంధాలతో బాగా అనుభవం పొందిన ఆమె.

ఆవిడ మాటలకి చిన్నగా నవ్వుకుంది సుచరిత. పెళ్ళిళ్ళ సమస్యతో ఆవిడ ఎంత విసిగిపోయారో ఆవిడ మాటలే చెపుతున్నాయి అని మనస్సులో అనుకుంది. ఆవిడ చెప్పినట్లే ఏవో వార పత్రికలు చేతపుచ్చుకొని డాబా పైకి వెళ్ళిపోయి అక్కడ తివాసి మీద కూర్చున్నారు. వారపత్రికలు తిరగేస్తూ సుచరిత చెప్పే కాలేజీ సంగతులు వింటోంది కాంత.

ఆంధ్రా యూనివర్‌సిటీలో లెక్చరరుగా పనిచేస్తున్న సుధీర్ తల్లిదండ్రులు పెళ్ళి చూపులకు రమ్మని రెండు మూడు ఉత్తరాలు వ్రాసారు కానీ తాను ఇప్పటి నుండి వివాహం చేసుకోనని జాపింతాలు పెడుతూ రెండు మూడు సంబంధాలు తప్పించాడు. కానీ ఈ మారు తండ్రి వీడు పెళ్ళికి ఎందుకు ఇష్టపడకుండా ఉన్నాడో తెలుసుకోవాలని బయలుదేరి అబ్బాయి రూమ్‌కి వచ్చారు సుధీర్ తండ్రి సుబ్బారావుగారు.

"ఏమిట్రా నీ మొండితనం, పట్టుదల, ఉద్యోగం చేస్తూ ఎన్నాళ్ళు ఇలా ఒంటరిగా డబ్బు జల్సాగా ఖర్చుపెడుతూ జలాయివాడిగా తిరుగుతూ వుంటావు. పోనీ ఎవరినేనా ప్రేమించావా ఏమిటి? ఎవరేనా ఉంటే చెప్పు మనకి అన్ని విధాలా బాగుంటే చూద్దాం." అన్నారు సుబ్బారావుగారు కొడుకు సంగతి ఏమీ అంతుపట్టక పోవడంతో కొంచం విసుగ్గా.

తండ్రి మాటలకి ఎలా సమాధానం చెప్పాలి తను? రోజూ యూనివర్‌సిటీకి వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు చూసే అమ్మాయి తన హృదయంలో చోటు చేసుకుందని చెప్పితే సర్వా! ఎవరు ఏమిటి అని అడిగితే ఏమని చెప్పడం? అందుకే తను ఏ సంగతి చెప్పలేక పెళ్ళి చూపులకి రమ్మంటే జరిపింతాలు పెడుతున్నాడని ఎలా తెలుస్తుంది, అమాయకులైన అమ్మా నాన్నలకి. ఎలాగేనా సరే ఆ అమ్మాయితో పరిచయం పెంచుకోవాలి, ఆ పిల్ల ఎవరో తెలుసుకోవాలి. ఆ అమ్మాయికి తన మనస్సులో మాట చెప్పాలి. అంతవరకూ ఈ పెళ్ళి సంబంధాలు వెనక పెట్టవలసిందే.

"ఏమిట్రా ఆలోచిస్తున్నావ్?"

"అబ్బే! ఏం లేదు నాన్న ఇప్పట్లో చేసుకోవాలని లేదు. ఈ ఏడాది అయిపోని అప్పుడు చూద్దాం."

"ఏమిట్రా అప్పుడు చూసేకి నీ మనస్తత్వం నాకేం అర్థం కావటం లేదు. మీ అమ్మేమో అబ్బాయి పెళ్ళి చేయాలి, కోడలు ఇంటింట తిరుగుతూ ఉంటే చూడా అని ఊరికే ముచ్చట పడిపోతోంది. ఆడపిల్లకి చిన్నతనంలోనే పెళ్ళిచేసి అత్తవారింటికి పంపించేయడం చేత దానికి ఆడపిల్లల ముచ్చట తీరలేదు. నీవేమో ఆ ముచ్చట తీర్చవాయె ఎలా పోనీ పిల్లని మేము చూసి ఎలా వున్నది చెపుతాము తరువాత నువ్వు చెప్తావా?" అన్నారు శాంత స్వరంతో.

"ఎందుకు నాన్నా చేసుకున్నపుడే చూడొచ్చు."

అబ్బాయి మొండి పట్టుదలకి చిరాకెత్తి "అక్కడ నుండి మీ అమ్మ అబ్బాయిని తీసుకొనిరండి అని పంపుతుంది ఇక్కడ నువ్వు ఏమో రానని పట్టుపట్టి కూర్చుంటావు నాకేదీ పాలుపోదు. మీ ఇష్టం నాయనా చెప్పేందరకే పెద్దలం చేయడానికి మేమెవరం ఎవరంతటి వాళ్ళు వాళ్ళయ్యారు. నేను వెళుతున్నా. ఆ శంకర్రావుగారు వాళ్ళ అమ్మాయిని వచ్చి చూడమని అతను తొందర చేస్తున్నారు, రేపు మంచిది ఒకసారి వెళ్ళి చూడా అని మీ అమ్మ అనుకుంటోంది. అటుపై నీ యిష్టం. మరి నేను వెళ్ళుతున్నా," అంటూ భుజం మీద కండువాను గట్టిగా ఒకసారి దులిపి పైమీద వేసుకొని బస్టాండుకి రిక్షా బేరం ఆడసాగారు.

రూమ్‌కి తాళం వేసి తండ్రిని బస్సు ఎక్కించి కాలేజికి వెళ్ళిపోయాడు సుధీర్.

◆ ◆ ◆

పెళ్ళివారిని వెంటపెట్టుకొని లోపలికి వచ్చాడు కవిత తండ్రి, వాళ్ళకి కూర్చోడానికి కుర్చీలు చూపించి లోపలికి వెళ్ళాడు.

సత్యా ... సత్యా వాళ్ళొచ్చారు అంటూ పెరటి లోకి వెళ్ళాడతను.

"ఆ ... వస్తున్నా" అంటూ భర్త పిలుపుకి వరండా లోకి వచ్చింది. "ఎవరెవరొచ్చారు?" అని అతి మెల్లగా అడిగింది భర్తని సత్యవతి.

"పెళ్ళికొడుకు తల్లి, దండ్రి, చెల్లెలు వచ్చారు."

"అబ్బాయి రాలేదా?"

"సెలవు దొరకలేదుట. ముందు వీళ్ళు చూసి వీళ్ళకి నచ్చితే ఉత్తరం వ్రాసి రప్పిస్తారుట అని అంటూ వాళ్ళ

కూర్చున్న గదిలోకి ప్రవేశించారు అతను, "అమ్మాయిని తీసుకునిరా," అంటూ.

ప్రక్క గదిలో కిటికీ దగ్గర కూర్చున్న కవిత హూ చాలా బాగున్నాయి పెళ్ళి చూపులు ఇంతకు ముందు పిల్లాడొచ్చి చూసుకొని వెళ్ళేవాడు, ఇప్పుడు ముందుగా అత్తగారు, మామగారు, ఆడబిడ్డ మొదలుకొని వాళ్ళే వచ్చితే అప్పుడు అబ్బాయి తాళి కట్టేస్తాడు చాలా బాగున్నాయి పెళ్ళి చూపులు అని సన్నగా గొణుక్కుంది.

రా అమ్మా వాళ్లు వచ్చారు, పద అని పర్వతమ్మ గారు కవితను తీసుకొచ్చి వాళ్ళకి ఎదురుగా తివాసీమీద కూర్చోమని చెప్పి కూర్చోబెట్టి తాను లోపలికి వెళ్ళి కాఫీలు కప్పుల్లో పోసి తీసుకొచ్చి వాళ్ళకి అందించింది.

తాను ముందు చూసి తనకి పిల్ల అన్ని విధాలా నచ్చితే అబ్బాయిని ఎలాగైనా ఒప్పించి చేసేయాలన్న ఉద్దేశంతో భర్తకి నచ్చ చెప్పి అమ్మాయిని చూడ్డానికి వచ్చింది పెళ్ళికొడుకు సుధీర్ తల్లి సుమతి.

కవితవైపు తిరిగిన సుమతి "అమ్మా! నీ పేరేమిటి?" అని అడిగింది.

తివాసీ మీద చూపుడు వేలుతో రాస్తూ "కవిత" అంది కవిత.

ఎంత బాగుంది పేరు. చక్కని పేరు పెట్టారు పిల్లకి. తగ్గట్టుగా అని మనస్సులోనే అనుకొని "ఏం చదువుతున్నావమ్మా" అంది.

"బియస్సి చదువుతున్నా."

"ఎక్కడమ్మా, ఏ ఊళ్ళో."

"విశాఖపట్నం ఉమన్స్ కాలేజీలో."

"సంగీతం ఏమైనా నేర్చుకున్నావా?" అని అడిగింది సుధీర్ చెల్లెలు.

"లేదండి."

ఇంతలో కవిత తల్లి అందుకుని "మా అమ్మాయి సంగీతం అంటే నేర్చుకోలేదుగాని మంచి, మంచి పాటలన్నీ పాడుతూ వుంటుంది," అన్నదామె.

బనియన్ల తయారింపులో
మా ప్రత్యేక తయారింపులు
★గాయత్రి ఫైన్_సరైన కొలత
★విస్పా ఫైన్_సరైన కొలత
★T.N.H స్పెషల్_సరైన కొలత
★హాంక్ కాంగ్_(రీసైజు)
★నైలాన్ బనియన్లు(రీసైజు)
T.N.H TRADE MARK
తయారించువారు:
ది నంజప్పా హొజియరీస్ తిరుపూరు_2

"ఏదమ్మా ఓ మంచి పాటపాడు," అంది పెళ్ళికొడుకు తల్లి సుమతి.

ఎదురుగా పెళ్ళికొడుకు లేకపోవడంచేత ఎక్కువ సేపు మురిపించుకోకుండా 'సాహిర హేకధీరా! రాధా' అని రాగయుక్తంగా తన కోకిల కంఠంతో శ్రావ్యంగా మృదు మధురంగా పాడి అక్కడ వున్న వాళ్ళందరినీ మంత్ర ముగ్ధుల్ని చేసింది కవిత.

"చాలా బాగా పాడావు. నీకు సంగీతం రాలేదని విచారం లేదమ్మా! ఇంతకంటే సంగీతం నేర్చుకొన్న వాళ్లు ఏం పాడేస్తున్నారు," అంది కవితను పొగుడుతూ సుమతి.

తాను ఇంతకు ముందు వచ్చిన పెళ్ళివారి నోటినుంచి విన్న మాటలే క్రొత్తగా ఏమీ లేవు అని మనస్సులో అనుకున్న కవిత ఇంత బాగా వాళ్లు సంబంధం కుదుర్చుకోవడానికి మరేమిటో ఆటంకం. పాత గ్రామఫోను రికార్డు అరిగిపోయి పాడిన చరణమే పాడినట్లు వింటున్న మాటలే ఇవి. ఇంకా ఎన్ని విధాలో అనుకొని లేని చిరునవ్వును పెదాల మీదికి తెచ్చుకుని వాళ్ళ మాటలకి చిన్నగా నవ్వింది.

"వెళ్ళొస్తామండి, వెళ్ళగానే అబ్బాయికి రాసి రప్పిస్తాను వాడ్ని" అన్నారు సుబ్బారావుగారు లేచి నిలబడుతూ.

"మీరు ఆలస్యం చేయకుండా త్వరగా మాకు ఏ సంగతి తెలియపరుస్తే మంచిదని నా అభిప్రాయం. ఇప

పిల్లవాళ్ళం మాకు కొంచం తొందరగా ఉంటుంది కదా" అని ఇంకా ఏదో చెప్పబోయిన శంకర్రావుగారిని మధ్యలోనే ఆపుతూ "తప్పకుండా మీ మాట ప్రకారమే అబ్బాయిని పంపిస్తాను" వస్తానండి అని లేచి వెళ్ళారు సుబ్బారావుగారు.

* * *

"ఏంద్రా వాళ్ళు వెళ్ళిపోయారు మధ్య మీకు ఈ ఖైదేమిటి" అని అంటూ సగంవరకూ మెట్లెక్కిన కవిత ఏవో విషయంమీద నవ్వుకుంటున్న శాంతిని, సుచరితని పిలిచింది క్రిందకు రమ్మని.

"అయిందా అమ్మాయిగారి చూపులు" అని అంటూ లేచి నిలబడి నలిగిన చీరను సరిచేసుకుని మెట్లవైపు నడిచింది సుచరిత.

"అసలైన వాళ్ళు రానేలేదు. ముందు అతగాడు చూడక్కరలేదులా వుంది. వాళ్ళ అమ్మగారు, నాన్నగారు, చెల్లాయి నన్ను ఇంటర్వ్యూ చేసారు. ఇక ఫైనల్‌గా అతగాడు చేస్తాడు కాబోలు," అంది. ఆ మాటలకి శాంత సుచరిత కడుపుబ్బ నవ్వారు. మెట్లు దిగి క్రిందకు వచ్చిన కవిత "అమ్మ త్వరగా మాకు అన్నాలు పెట్టేసెయ్ ఏడు గంటల బస్సుకి వెళ్ళిపోతాం. నాన్నగారు దిగబెట్టిస్తారు బస్సుకి. అనవసరంగా రేపు క్లాసుకి అబ్‌సెంట్ ఎందుకు?" అంది తల్లిని ఉద్దేశించి.

"అయితే త్వరగా రండి."

వాళ్ళతోపాటు శాంతకూడా భోజనానికి కూర్చుంది. సరదాగా భోజనాలు చేసారు ముగ్గురు.

* * *

ఎంత త్వరగా లాస్ట్ పీరియడ్ అవుతుందా కవితను ఏడిపిద్దామా అని ఆలోచిస్తున్నారు లలిత, శాంతి, లక్ష్మి.

ఆఖరి పీరియడ్ బెల్ కొట్టడమే తడవుగా ముగ్గురూ కవితను, సుచరితను చుట్టేసారు. "ఇదిగో అమ్మాయి! నిన్నెలా వదులుతామని అనుకున్నావా?"

"మరేమిటి చేస్తారు?" అంది కవిత వాళ్ళవైపు చూస్తూ.

ముందు మన రౌండు టేబిల్, అదే సుచరిత వాళ్ళయింటి డాబా మీదికి పదండి. అక్కడ మన రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్ అని కవిత చెయ్యి పట్టుకొని సుచరిత ఇంటికి దారి తీసారు.

ఎందుకు వాళ్ళు తనని ఇలా పట్టుకొని ఈడ్చుకొని వస్తున్నారో తనకి ముందే తెలుసు. అమ్మాయి నిన్న తమరు వెళ్ళిన పని ఏమయిందని అడగడానికి, అని మనస్సులో అనుకున్న కవిత తన చేతిని పట్టుకున్న శాంతి చేతిలోంచి విడిపించుకుంటూ "వుండండర్రా! నేను రానంటేగా నన్ను బలవంతాన ఈడ్చుకుని మీరు వెళ్ళడానికి. నేను వస్తున్నానుగా, మరి నాకు నడవడానికి త్రోవ ఇవ్వండి. కాళ్ళల్లో కాళ్ళు వేస్తే ఈ రోడ్డు మీద పడతాను. దారిన పోయేవాళ్ళు చూసి నవ్వుతారు," అని వాళ్ళని తప్పించుకొని నడవసాగింది కవిత. మాట్లాడుకుంటూనే సుచరిత ఇల్లు చేరారు మిత్ర బృందం. వాళ్ళందరినీ డాబా పైకి పంపి లోపలికి వెళ్ళి, కాఫీ ప్లేట్లతో, మిక్చర్, తీసుకొని పైకి వెళ్ళింది సుచరిత.

కవితను మధ్య కూర్చోబెట్టి చుట్టూ కూర్చున్నారు లలిత, శాంతిలక్ష్మి. వాళ్ళకి అవి అందించి తనుగూడా వాళ్ళ ప్రక్కన సుచరిత కాఫీ త్రాగి మిక్చరుతింటూ వాళ్ళ మాటలను వింటూ కూర్చుంది.

"ఏమిట్రా మీ బాధ, నిన్న ఎందుకు వెళ్ళామనేగా ఏముంది, మళ్ళా మా అమ్మ నాన్నగారు వేట ప్రారంభించారు. ఆ వేటలో ఎవరో చిక్కుకున్నట్లు కనబడితే చాలు, మా అమ్మకి ఆరాటం ఎక్కువైపోతుంది పాపం! మా అమ్మ బాధపడలేక నాన్న తిప్పలు పడిపోతున్నారు. ఇంత కష్టపడి టెలిగ్రాం ఇప్పించి రప్పిస్తే ఆ మహానుభావుడు రానేలేదు. ముందుగా వాళ్ళ అమ్మగారు, నాన్నగారు, అతగాడి చెల్లెలు వచ్చారు. వాళ్ళు సెలక్టుచేస్తే ఆ వీరుడు కళ్ళు మూసుకుని తాళి కట్టేస్తాడు. అంతలాంటి పితృవాక్య పరిపాలకుడైన అపర శ్రీరామచంద్రుడు ఆ పెళ్ళికొడుకు అంది, రాని ఆ పెళ్ళికొడుకుపై కసిగా తన స్నేహితులతో కవిత.

"అతగాడు అలా కళ్లు మూసుకొని కట్టేస్తే ఈ కట్టించుకొనే వాళ్లు కళ్లు మూసుకొని ఏం కట్టించుకోరుగా అంత చేతగాని వాళ్లు కారే ఈ కాలం ఆడ పిల్లలు అంది పౌరుషంగా కాంతి.

నిజమే అనుకో, పెండ్లి చేసుకోకుండా ఈ ప్రపంచంలో బ్రతకలేము అని అనుకున్నవాళ్లు వాళ్ళ పెద్ద వినరు. వాళ్ళలోని లోపాలను చూడకుండా తాళే మిటి, ఉరితాడేనా వేయించుకుంటారు. మన యీ ఆడ వాళ్ళందరికీ ఒక కట్టు వుంటేగా చదువుకోడమంటే కలసి చదువుకుంటారుగాని, ఏదేనా చేసినపుడు కలసి కట్టుగా చేద్దామని అనుకోరు. ఈ ప్రపంచం వున్నన్నాళ్లు ఇవి ఇలా జరగవలసిందే'' అంది లక్ష్మి. అయితే మనమంతా కలసి ఇటువంటి వాటికి నడుం బిగిస్తే చేయలేమా!

"అయ్యో! వెర్రి కవితా ఒకళ్ళిద్దరితో జరిగే పనా మనకేమయితే నాకేం నేనేమయితే నీకేం! మన సంఘం మంది. ఈ రోజు ఇంత మకలిసికట్టుగా రాష్ట్ర విభజనానికి ప్రాణాలర్పిస్తే నే లాభంలేకపోయినపుడు ఇదనగా ఎంత అంది సుచరిత.

సుచరిత మాటలకి అందరూ నిజం అన్నట్లు చప్పట్లు కొట్టారు. ప్రపంచం తిరగబడి మళ్ళా సృష్టి ప్రారంభించినపుడు ఆచారాలు ఈ వ్యవహారాలు మారాలేమో గాని అంతవరకు "ఇది రంగులరాట్నంలా తిరగవలసిందే. చూద్దం అతగాడు వచ్చి చూస్తాడో లేక ఈ పెద్ద మనుష్యులకు నచ్చిందో లేదో అంతా వారం పది రోజుల్లో తేలిపోతుందిలే'' అంది లలిత.

పోనిద్దూ అయితే అయినవాడి పెళ్ళి లేకపోతే రెడ్డొచ్చి మొదలిడు సామెత వుందిగా, అది అంతే ఎవరు రాని, ఎవరు పోని అంతవరకూ మన చదువు మాత్రం ఆపను, అని లేచింది కవిత.

మిగతా వాళ్లుకూడా లేచారు వెళ్ళిపోడానికి.

వాళ్ళనందరినీ వీధి చివరివరకూ సాగనంపి లోపలకొచ్చిన కవిత 'తలంతా వేడెక్కి పోయి వుంది అలా ఏదైనా పిక్చరుకి వెళదామా'' అంది సుచరితో.

ఏముల్నాయి మంచి పిక్చర్సు తెలుగువాటికైతే టికట్లు దొరకవే అంది సుచరిత.

జగదాంబలో జూలియస్ సీజర్ ఆడుతోంది, వెళదామా అది చాలా మంచి పిక్చరు ఒకటి మనకి డ్రామా కూడాను అంది కవిత.

(సశేషం)

# మన పట్టణాలలో...
# ఆర్ట్ థింకింగ్
(కళాదృష్టి)

※

* రచన : శ్రీ కొట్టగడ్డ నరసయ్య *

స్వాతంత్ర్యం వచ్చిన 26 సంవత్సరాలలోను అలంకరణ పద్ధతుల్లో మార్పురాక పోవడం చాలా మందికి కొట్టొచ్చినట్టు కనపడుతోంది. ఉత్సవాలకు, సభలకు, సమావేశాలకు, ఆహ్వానాలకు పాత పద్ధతులలో జెండాలు కట్టడం, తోరణాలు కట్టడం తప్ప. అన్ని రంగాల్లోను కొత్త ధోరణి కనిపిస్తు విజయవాడ వంటి పట్టణాంలో సైతం అదే అలంకరణ. అవే జెండాలు గాక, మారిన ధోరణిలో మార్పు రావడం అవసరం అని అంటున్నారు. అయితే గత 2 సంవత్సరాలలోను ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ వారు ప్రారంభించిన కృషి ఎంతో సత్ఫలితాన్నిచ్చింది. గేట్ల నిర్మాణాలు (ముఖద్వారాలు) సినిమా బ్యానర్లు తయారు చేసే కళాకారులు కొత్త పద్ధతిలో, కంటికింపైన డిజైన్లలో వేయడం ఇటీవల ఎక్కువగా కనబడుతోంది. మన ప్రాంతంలో ఉండే - చాపలు, వాసాలు లాంటి మెటీరియల్స్‌తో (గుడ్డ గేట్లు, ప్లైవుడ్ బ్యానర్ల స్థానే) ప్రాంతీయ పద్ధతుల్లో రకరకాల అలంకరణలు చేయడం చూస్తున్నాము. అంటే ఒక విధంగా ఆర్ట్ థింకింగ్ పెరిగిందని భావించవచ్చు. ఈ విధమైన అలంకరణలలోని మార్పుకోసం, కొత్తదనం కోసం కృషి చేయడం సినిమా